నినాదం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం
26 జూలై 2024

తెలంగాణ ప్రాంతీయం




## పొట్టకూటి కోసం..

# ప్రమాదాల అంచున ప్రయాణం

**పని దొరికిందని... కిరాయి దొరికిందని కనీస జాగ్రత్తలను బేఖాతర్**

**కిరాయి డబ్బుల కోసం... నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఆటోవాలాలు**

**ప్రమాదాలు జరుగుతాయని తెలిసినా... నియంత్రణ చేసే అధికారులు లేరాయే**

**ప్రమాదాల నడుమ ప్రయాణించే కూలీలకు అవగాహన వచ్చేదెప్పుడు**



**మునగాల,జులై 25(నినాదం న్యూస్):**
వానాకాలం వరి నాట్ల సీజన్ మొదలు కావడంతో ఇటు రైతుల్లో అటు నాటు కూలీల్లో ఆత్రుత మొదలై.. వీరిద్దరి నడుమ మృత్య ప్రమాద సంకేతాలు దర్శనమిస్తున్నా వాటిని పసిగట్టే ఆలోచనలను మైమరిచిపోతున్నారు. రైతులు త్వరగా నాటు వేసే ప్రక్రియని పూర్తి చేయాలని ఆలోచనలో ఉంటూ... తమ తమ గ్రామాలలో కూలీల కొరత ఏర్పడడంతో సమీపంలో ఉన్న కూలీలపై ఆధారపడి డిమాండ్ ల మేరకు కూలీ డబ్బులు చెల్లిస్తూ.... అదనంగా రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేస్తూ తమ తమ పనులను కొనసాగిస్తున్నారు. ఇదే అదనుగా భావించిన ఆటోవాలాలు... పరిమితికి మించి ప్రయాణికులను తమ తమ వాహనాల్లో ఎక్కించి... కూలీలను గమ్యస్థానాలకు చేరుస్తున్నారు... కానీ నిబంధనలకు విరుద్ధంగా యదేచ్చగా హైవేలపై ప్రయాణిస్తున్న వీరిని అడ్డుకునే సంబంధిత అధికారులు కానీ, స్థానిక పోలీసులు గాని లేరు. అన్ని గమనిస్తూ నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం సర్వత్రా విమర్శలకు దారి తీస్తున్న పరిస్థితి.

**ప్రస్తుతం నాటు కూలీలకు మస్తు డిమాండ్ !**
గత సంవత్సరం ఆగస్టు నెలలో ప్రారంభమైన వరి నాట్లు ఈ ఏడాది జులై నెలలోనే ప్రారంభం అయ్యాయి. అంతటా వరి నాట్లు ప్రారంభం కావడంతో నాటు వేసే కూలీలకు డిమాండ్ పెరిగింది. రైతులు నాట్లను త్వరగా ముగించేయాలని ఆత్రుత... కొంతమంది రోజు వారి కూలీ డబ్బులతో, మరికొందరు ఎకరాల చొప్పున కూలీలకు డబ్బులు చెల్లిస్తూ... అదనంగా ఉచిత రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తూ నాట్లను, పత్తి చేలలో కలుపు నిర్మూలన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా కూలీలను గమ్య స్థానాలకు చేరవేయటంలో ఆటో డ్రైవర్లు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ నిబంధన లను తుంగలో తొక్కి లెక్కకు -మిగతా 2లో





# గాంభీర్య రూపం సంప్రదాయ సౌరభం

**కళ్లకు కాటుక.. కాళ్లకు గజ్జెలు.. మెలితిరిగిన మీసాలు.. ఒంటి నిండా బండారు.. మెరుపు పూత.. మెడలో నిమ్మకాయల హారాలు.. దవ డల్లో నిమ్మకాయలు.. చేతిలో ఈర గోలు..దప్పుల దరువుకు నృత్యాలు.. ఇవన్నీ కలగలిసిన గాంభీర్యరూపం, ఆక రమే.. పోతరాజు. బోనాల ఉత్స వాల రథసారథి. పోతరాజు లేకుండా బోనాల ఉత్సవాలు జరగ వంటే అతిశయోక్తి కాదు. నగ రంలో బోనాల నేపథ్యంలో 'పోత రాజు'పై ప్రత్యేక కథనం..**

**మహేశ్వరం, జూలై 25 (నినాదం న్యూస్)**

**బోనాల ఉత్సవాల్లో రథసారథి 'పోతరాజు' ప్రత్యేకం**
శివపార్వతుల సంతానంగా చరిత్ర చెప్పే ఏడుగురు అక్కలైన రేణుకా ఎల్లమ్మ, కల కత్తా కాళీ, మైసమ్మ, కనకదుర్గ, బాలమ్మ, బాల దానమ్మ. నల్లపోచమ్మలకు ముద్దుల తమ్ముడే పోతలింగన్న (పోతరాజు) తన అక్కలకు రక్షణగా ఉంటూ ఊరి పొలిమె ర్లను కాపాడేవాడని చరిత్ర చెబుతోంది. దీంతో అతన్ని పొలిమెర్ల కాపరి, ద్వార పాల కుడు, రథసారథిగా పిలుస్తారు. దేవాలయాల్లో ద్వారాల పక్కన పోతరాజు విగ్ర హాలు ఏర్పాటు చేస్తారు. తన సోదరి నల్ల పోచమ్మను ఓ వ్యక్తి చెరబట్టడానికి యత్నిం చగా తీవ్ర ఆగ్రహానికి గురైన పోతరాజు గొంతుకొరికి అతన్ని చంపుతాడని.. తిరిగి తన సోదరి ఆజ్ఞ మేరకు అతన్ని బతికిస్తాడని ప్రతీతి. పునర్జన్మ నెత్తిన ఆ వ్యక్తి క్షమాపణ కోరతాడు. ఇదే ఆచారం ఆనాటి నుంచి కొనసాగిస్తూ పోతరాజులను అమ్మవారి చెంత శాంతింపజేస్తారు.

**ఈరగోలతో కొడితే దుష్టశక్తులు ఆవహించవట**
బోనాల ఉత్సవాల్లో అమ్మవారి ఆలయాల. వద్ద పోతరాజులను శాంతింపజేయడానికి గుమ్మడి కాయ లేదా సొరకాయను 'గావు' పట్టడానికి ఇస్తారు. దాన్ని కొరికి -మిగతా 2లో

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**అన్నదానం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకులు - ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ**

**కారేపల్లి, జూలై 25 (నినాదం న్యూస్):**
వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు గురువారం కారేపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సురేందర్ మనియార్, ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి వీర ప్రతాప్ (టోనీ), ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం (సంత) చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరలాల్ నాయక్, నాయకులు బానోత్ దేవులా నాయక్, ఇమ్మడి తిరుపతిరావు, గుగులోత్ భీముడు నాయక్, పెద్దబోయిన ఉమాశంకర్, నాగండ్ల జగన్, మల్లెల నాగేశ్వరరావు, మాజీ రైతుబంధు మండల అధ్యక్షుడు గుగులోత్ శ్రీను నాయక్, యువజన నాయకుడు ధారావత్ వినోద్, కో ఆప్షన్ సభ్యులు ఎండీ హనీఫ్, మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కిలారి అప్పారావు, టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్ పోలగాని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, పొడుగు పెంటయ్య, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, మైనారిటీ నాయకులు ఎండి యాకూబ్ అలీ, షేక్ షఫీ , మజీద్ పాషా, మహిళ నాయకురాళ్ళు ఈసాల ఛాయాదేవి, నాగవేణి, కిలారి లక్ష్మి, కారేపల్లి మాజీ సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, తొగర శ్రీను, మండల యువ నాయకులు పచ్చిపాల వెంకట్, బోడ రవి, చందావత్ వినోద్ నాయక్ ఠాగూర్, ఇస్లావత్ రాజ్ కుమార్, మాలోత్ బాపు సింగ్, గౌస్ పాషా, కళ్యాణ్, వీరన్న (చక్రం), నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.







# పోస్టల్ వ్యవస్థను బలపరుచుకోవాలి

**- మాజీ ఎంపీపీ చిలుక రవీందర్**

**చొప్పదండి జులై 25 (నినాదం న్యూస్)**
జిల్లాలోని అన్ని గ్రామాలలో ఉన్నటువంటి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లు కల్పిస్తున్న బీమా, పొదుపు సౌకర్యాలను ప్రజలు ఉపయోగించుకోవాలని, పోస్టల్ వ్యవస్థను బలపరుచుకోవాలని మాజీ ఎంపీపీ చిలుక రవీందర్ అన్నారు. నార్త్ డివిజన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్‌లో ఉన్న పలు పథకాలు ఆర్డి,ఎస్బి, ఎస్ఎస్ వై, టి.డి, ఎఫ్డి ,ఆర్ .పి. .ఎల్ .ఐ ,పి.ఎల్ఐ గురించి వివరించారు. ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకు మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ పలు ఇన్సూరెన్స్ పథకాల గురించి వివరించారు. వ్యక్తిగత జీవిత బీమా తీసుకున్నట్లయితే కుటుం బానికి ఆసరాగా ఉంటుందని వివరించారు. ఇట్టి కార్యక్రమంలో ఐపిపిబి అసిస్టెంట్ మేనేజర్ రేవతి, మెయిల్ ఓవర్సీస్ మల్లేశం శేఖర్ గార్లు మరియు పోస్టల్ సిబ్బంది, పలు గ్రామాల బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు,చొప్పదండి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్,తాజా మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి,తాజా మాజీ ఎంపీటీసీ గొల్ల సునంద-గట్టయ్య,మార్కెట్ డైరెక్టర్లు ఎల్లాల ఆదిరెడ్డి, జక్కుల అనిల్ పాల్గొన్నారు.



## గాంభీర్యరూపం సంప్రదాయ సౌరభం

(మొదటిపేజీ తరువాయి..)

పోతరాజులు శాంతిస్తారు. దశాబ్దాల క్రితం దున్నపో తులు, మేకపోతులు, కోడిపుంజులను పోతరా జులు గావుపట్టేవారట. జంతుబలి నిషేదం నేపథ్యంలో ఈ పద్ధతి మారి సొరకాయ లేదా గుమ్మడికాయలు అందిస్తున్నారు. పోత రాజు చేతిలోని ఈరగోలతో కొట్టించుకుంటే దుష్ట శక్తులు ఆవహించవని నమ్మకం. యువకులంతా పోతరాజును చుట్టుముట్టి నృత్యాలు చేయడం బోనాల ఉత్సవాల్లో ప్రధానాకర్షణ. పోతరాజు శరీరంపై ఉండే బండారును. బొట్టుగా పెట్టుకుం టారు. అతని నడుము వద్ద సంచిలో ఉండే బండారును భక్తులు అడిగి తీసుకుంటారు.

**'పలంగ్డ్' కుటుంబం ప్రసిద్ధి**

చాంద్రాయణగుట్టకు చెందిన పలంగ తోడ్ కుటుంబం 55 ఏళ్ల నుంచి 'పోతరాజు' వేషా నికి ప్రసిద్ధి. ఈ ఇంటి నుంచి ఇద్దరు సోద రులు పోతరాజులుగా పరిచయమై పేరుగ డించారు. ఈ కుటుంబానికి చెందిన పలంగతోడ్ అశోక్(70) తన 17వ ఏట నుంచి పోతరాజు వేషం ధరించి జంటనగరాలతో పాటు రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో పేర్గాంచారు. 2018లో అశోక్ పోతరాజు కన్నుమూశారు. ఆయన్ను అందరూ అశోక్ పోతరాజ్ అని పిలిచే వారు. పోతరాజు వారి ఇంటి పేరుగా మారింది. ఆయన కనకదుర్గ మహం కాళి దేవాలయానికి ప్రధాన పోతరాజుగా వ్యవహరించేవారు. అశోక్ పోతరాజు బతికుండగానే ఆయనతో సోదరుడు. పలంగ్డ్ కిషన్ పోతరాజు వేషం ధరిస్తూ వారసత్వాన్ని కొనసాగించారు. అన్న మరణానంతరం కిషన్ కనకదుర్గ మహంకాళి దేవాలయానికి ప్రధాన పోతరాజుగా వ్యవహరిస్తున్నారు. మూడు సంవత్సరాల నుండి ఇదే వేషధారణలో అన్న అశోక్ పోతరాజు కొడుకు గురుచరణ్ పోతరాజు వేషాన్ని ధరిస్తున్నారు. వేషం ధరించే రోజున ఉదయం నుంచి రాత్రి వరకు ఉపవాసం చేపడతానని, రాత్రి పాలు, పండ్లు తీసుకుంటానని కిషన్ తెలిపారు. ఈ ఏడాది 10వ సారి పోతరాజు వేషానికి కొనసాగిస్తున్నారు.

## పొట్టకూటి కోసం.. ప్రమాదాల అంచున ప్రయాణం

(మొదటిపేజీ తరువాయి..)

మించి ప్రయాణి కులను ఎక్కించుకొని.... ప్రమాదాల అంచున ప్రయాణాలు సాగిస్తున్నారు. కనీసం వీరి వాహ నాలను అడ్డుకునే అధికారులు కానీ, భద్రత, ప్రమాదాల గురించి అవగాహన కల్పించే అధికా రులు చొరవ తీసుకోకపోవడం శోచనీయం.

**నిబంధనలకు తిలోదకాలు.. పట్టించుకోని అధికారులు**

గత నెల రోజుల నుంచి పత్తి కూళ్లకు, ప్రస్తుతం నాట్లు వేసేందుకు కూలీలు అధిక మొగ్గు చూపిస్తుండడంతో ఇదే అదనుగా భావించిన కొంతమంది ఆటోవాలాలు సీజన్లోనే ఎక్కువ డబ్బులు సంపాదించాలని అత్యుత్సాహంతో పరిమితికి మించి ప్రయాణికులతో ప్రయాణాలు కొనసాగిస్తున్నా. వీరిని నియంత్రణ చేసే అధికారులు వీరిపై కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు దారి తీస్తున్నాయి. రోడ్డు ప్రమాదాలు జరిగినాక... జరిగే ప్రాణనష్టాన్ని, ఆస్తి నష్టాన్ని ఎవరు పూడ్చలేరు..... కానీ ప్రమాదాలు జరగడానికి అవకాశాలు మెండుగా కనిపిస్తున్న... నియంత్రించక లేకపోవడం గమనార్హం. ఇదేవిధంగా స్కూల్ పిల్లలను చేరవేసే ఆటోల పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది.

**కూలీలకు,ఆటో డ్రైవర్లకు, రైతన్నలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి**

రోజువారీ కూలీ కోసం వలస వెళ్లే కార్మికులకు, అలాగే వారిని గమ్యస్థానాలకు చేరవేస్తున్న ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమ నిబంధనలు, ప్రమాదాల గురించి ప్రభుత్వ అధికారులతో పాటు స్వచ్ఛంద సంస్థ సభ్యులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే మంచి ఫలితం ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు. అలాగే కూలీలను వినియోగించుకుంటున్న రైతన్నలు కూలీలకు సరిపడే వాహనాలను ఏర్పాటు చేసుకుంటే కొంతవరకైనా ప్రమాదాలను నివారించుకోవచ్చని, అలాగే సాయంత్రం వేళలో పొద్దుపోయాక ప్రయాణాలు సాగిస్తుండడంతో... అసలే వర్షాకాలం ఆ పైన రహదారి వెంట గుంతలు, నీటిమడుగులు ఉండటంవల్ల రాత్రి పూట అవి కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ ప్రయాణాలలో ఆటోవాలాలు, కూలీలు మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ప్రయాణం కొనసాగిస్తే కొంతమేరకైనా ప్రమాదాల నివారణకు అవకాశం ఉంటుంది.




# అమెరికాలో సత్తా చాటిన తెలంగాణ అథ్లెటిక్స్

**- ఘన స్వాగతం పలికిన ప్రజలు అమెరికాలో సత్తా చాటిన తెలంగాణ అథ్లెటిక్స్**

**- హైదరాబాద్ కు చేరుకున్న మాస్టర్ గేమ్స్24 విజేతలు**



**శేరిలింగంపల్లి, జులై 25 (నినాదం న్యూస్):** ఫ్యాన్ అమెరికన్ ఇంటర్నేషనల్ మాస్టర్స్ గేమ్స్ 2024లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రపంచానికి భారతదేశ ఖ్యాతిని చాటిన విజేతలు బుధవారం హైదరాబాద్ చేరుకోవడంతో వారికి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు హైదరాబాద్ ప్రజలు. జూలై 12 నుండి ప్రారంభమైన పాన్ అమెరికన్ అంతర్జాతీయ మాస్టర్ గేమ్స్ లో వివిధ క్రీడలైన అథ్లెటిక్స్, స్విమ్మింగ్, ఆర్చరీ, సైక్లింగ్, వాలీబాల్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, గోల్ఫ్, సాకర్ మరెన్నో క్రీడలలో భారతదేశం నుండి 59 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఉత్తర అమెరికా ఒహియో స్టేట్ క్లీవ్‌ల్యాండ్ నిర్వహించిన క్రీడలో భాగంగా జూలై 18న అథ్లెటిక్స్‌లో తెలంగాణ నుంచి రెండు స్వర్ణాలు, రెండు కాంస్య పతకాలు మొత్తం 14 పతకాలు భారత్ సాధించింది. జావెలిన్ త్రోలో భారత్ తరపున ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించిన డాక్టర్ జగజీవన్ రెడ్డి, మహిళలు షార్ట్ పుట్ లో వేసపోగు శ్యామల కంచు పతకం సాధించగా,స్విమ్మింగ్ లో హైదరాబాద్ కు చెందిన షేక్ సాజిదా ఫ్రీ స్టైల్ లో బంగార పతకం, బ్యాక్ స్ట్రోక్ లో కాంస్య పతకం సాధించారు. తెలంగాణకు చెందిన న్యాయవాది, మాస్టర్స్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ చైర్మన్ డాక్టర్ జగజీవన్ రెడ్డి పురుషుల విభాగంలో బంగారు పతకాన్ని సాధించడం, మహిళల విభాగంలో తెలంగాణకు చెందిన సైఫాబాద్‌లోని అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వేసపోగు శ్యామల కాంస్య పతకాన్ని సాధించడం, ఎయిర్‌ఫోర్స్ అకాడమీ దుండిగల్‌లో స్విమ్మింగ్ కోచ్‌గా పనిచేస్తున్న షేక్ సాజిదా బంగారు, కాంస్య పతకాలు సాధించడం తెలంగాణకు ఎంతో గర్వకారణమని హైదరాబాద్ చేరుకున్న వారికి క్రీడాకారులు, క్రీడాభిమానులు శంషాబాద్ అంత ర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఇది భారతదేశానికి తెలంగాణ రాష్ట్రానికి ఎంతో గర్వకారణమని, అంతర్జాతీయంగా మన క్రీడాకారుల సత్తాను నిరూపించారని, మూడు రంగుల జెండాతో వారికి స్వాగతం పలుకుతూ ప్రశంసించారు.





# అందరి ఆమోదంతో త్వరలో బిజెపి నూతన కమిటీ



**కారేపల్లి, 25 జూలై (నినాదం న్యూస్):** సింగరేణి మండల భారతీయ జనతా పార్టీ పాత కమిటీని అమలులో ఉంటుందని, నూతనంగా ఏర్పాటు చేసిన నియామకాలను మండల కమిటీ ఆమోదించడం లేదని సింగరేణి మండల సీనియర్ నాయకులు తురక నారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తురక నారాయణ మాట్లాడుతూ.. జిల్లా పార్టీ ఆదేశాల మేరకు మండలాధ్యక్షుడు దనసరి శ్రీను నిర్ణయానికి అనుగుణంగా గురువారం సింగరేణి మండల కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునే విధంగా పార్టీని బలోపేతం దిశగా పనిచేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేసే విధంగా ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. మండల కార్యవర్గం, సీనియర్ నాయకుల ఆమోదం లేకుండానే ఇటీవల ఏకపక్ష నిర్ణయాలతో పదవుల నియామకం ప్రచారం జరుగుతుందని అటువంటిదేమీ లేదని, పాత కమిటీని యధావిధిగా కొనసాగుతుందన్నారు. మండల పార్టీ నాయకులు కార్యకర్తలు అందరి ఆమోదంతో త్వరలో నూతన కమిటీని ఏర్పాటు చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కల్తి రాంప్రసాద్, నాయకులు, యువ మోర్చా, ఎస్సీ, మహిళా, గిరిజన మోర్చా, రైతు మోర్చా అధ్యక్షులు వినోద్, విజయ, జిత్త నాయక్, వడ్డే తిరుపతిరావు, కల్తీ పాండు, సోమందుల రాములు, ఈసం భాస్కర్, తురక కోటేశ్వరరావు, పోతు వీరబాబు, తాళ్లూరు సారయ్య, కరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

**- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**మల్కాజిగిరి, జులై 25(నినాదం న్యూస్)** తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు దొంతరబోయిన కృపాసాగర్ ముదిరాజ్ పిలుపు మేరకు, తెలంగాణ రాష్టంలో అధిక సంఖ్యాకులుగా ఉన్న 60 లక్షల మందికి పైగా ఉన్న ముదిరాజులను బీసీ (డి) నుండి బీసీ (ఏ)లోకి పునరుద్దరించాలని, ముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ప్రకటించారని వెయ్యి కోట్ల నిధులు కూడ విడుదల చేసి అభివృద్ధికి కృషి చేయాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మల్కాజిగిరి మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు చెరుకు సాంబరాజ్ ముదిరాజ్, మండల కమిటీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ని కలిసి ముదిరాజుల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే మర్రి సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ ప్రధాన సమస్యలను తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మా ముదిరాజుల ప్రధాన సమస్యలను వారి దృష్టికి తీసుకు పోయి, పరిశీలించి మీ సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రొయ్యల కృష్ణమూర్తి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొల్లు సంపత్ ముదిరాజ్, కోశాధికారి దండు ప్రసాద్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు గద్వాల వంశీ ముదిరాజ్, కటికల బిక్షపతి ముదిరాజ్, ప్రచార కార్యదర్శి సురేష్ ముదిరాజ్, నాయకులు జోడు మహేష్ ముదిరాజ్, కె.కనకయ్య ముదిరాజ్, డి.సంపత్ ముదిరాజ్, జి.లింగం ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య పరిరక్షణ దిశగా హెల్త్ ప్రొఫైల్ రూపకల్పన

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జులై 25 (నినాదం న్యూస్)**

ఖమ్మంజిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల ఆరోగ్య పరిరక్షణ దిశగా హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంకల్పించి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. లిగురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ రూపొందించ చడం జరిగింది.లి ఇట్టి ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించడంతో పాటు, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అధికారులు, ఉద్యోగుల హెల్త్ ఫ్రొఫైల్ రూపకల్పనపై వైద్యాధికారులు కలెక్టర్ సూచనలు చేశారు. ప్రత్యేక వైద్య శిబిరంలో అవసరమైన మేర రిజిస్ట్రేషన్ కేంద్రాలు, శాంపిల్ కలెక్షన్ కేంద్రాలు, ఉద్యోగులు కన్సల్టేషన్ చేసేందుకు వీలుగా వైద్యులను అందుబాటులో ఉంచారు. శిబిరానికి వచ్చిన ప్రతి ఉద్యోగిని వైద్యులు పరీక్షించి, వారి మెడికల్ హిస్టరీ తెలుసుకొని అవసరమైన పరీక్షలు చేశారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో అధికారులు, ఉద్యోగులకు సిబిపి (కంప్లీట్ బ్లడ్ పిక్చర్) పరీక్ష నిర్వహించి హిమోగ్లోబిన్ రక్త కణాల సంఖ్య, తెల్ల రక్త కణాల వివరాలను, ఆర్.బి.ఎస్. (రాండమ్ బ్లడ్ షుగర్) ద్వారా మధు మేహం స్థాయి, ఎల్.ఎఫ్.టి. ద్వారా కాలేయ పనితీరు, ఆర్.ఎఫ్.టి. పరీక్ష ద్వారా కిడ్నీల పనితీరు, థైరాయిడ్ ప్రొఫైల్ లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలు, ఈసీజీ, కాల్షియం, బి12, డి3 మొదలగు పరీక్షలను నిర్వహించడం జరిగింది. పరీక్షల ద్వారా వచ్చిన ఫలితాలు వారి వారి మొబైల్ లకు వాట్సాప్ ద్వారా పంపడం, ఫలితాల ప్రకారం పాటించాల్సిన డైట్ వివరాలు, చేయాల్సిన మెడిటేషన్, తీసుకోవాల్సిన మందులపై వైద్య నిపుణులతో అవసరమైన సహకారం, సలహాలను అందజేయడం జరుగుతుంది. గురువారం నాటి ప్రత్యేక వైద్య శిబిరానికి 287 మంది పురుష, 140 మంది మహిళా ఉద్యోగులు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో 102 మందికి మధుమేహం, బీపీ పరీక్షలు, 85 మందికి ఈసీజి పరీక్షలు నిర్వహించారు. 346 మందికి వివిధ పరీక్షల నిమిత్తం రక్త నమూనాలు సేకరించారు.

ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు మాట్లాడుతూ తాము ఆరోగ్యవంతంగా ఉండేలా, ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. వైద్య పరీక్షల వలన వైద్య అధికారుల సూచనలతో భవిష్యత్తులో ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉంటూ, తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించగలుగుతామని అన్నారు. ఉద్యోగుల ఆరోగ్య నిమిత్తం ప్రత్యేక శ్రద్ధతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గతంలో సైతం పరీక్షలు నిర్వహించామని ప్రస్తుతం మరో సారి జిల్లా ఆసుపత్రిలో పని చేసే ఫిజిషియన్ తో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరానికి కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్యలు, అధికారులు, ఉద్యోగులందరూ వినియోగించుకున్నార ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్ లు తెలిపారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, జిల్లా ఆసుపత్రి ఫిజిషియన్లు, గైనకాల జిస్టులు, వివిధ విభాగాల స్పెషలిస్టులు, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కాలనీలో వైద్య శిబిరం

**- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**
**-డాక్టర్ సంఘమిత్ర**



**ఆళ్లపల్లి జూలై 25 నినాదం న్యూస్**

వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ వైద్యఅధికారిని డాక్టర్ సంఘమిత్ర సూచించారు. గురువారం మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మారుమూల ఏజెన్సీ ప్రాంతాలు అయినటువంటి మర్కోడు ఎస్సీ కాలనీలోని వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరం 37 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి సాధారణ వ్యాధులకు మందులు అందజేశారు. ఆరుగురు జ్వర బాధితులకు రక్త పరీక్ష చేసి మలేరియా ఉందని నిర్ధారణ చేసి చికిత్స అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంఘమిత్ర మాట్లాడుతూ... వర్షాకాలం దృష్ట్యా ఏజెన్సీ గ్రామాలలో నీటి నిల్వల మూలంగా దోమలు చేరి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. ప్రజలు తాము నివసించే పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని, దోమతెరలు తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే రోగులకు జ్వరాలు వచ్చిన వెంటనే ఆశ వర్కర్లు రక్తపూతలు తీసి ఆసుపత్రికి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, హెల్త్ అసిస్టెంట్ శ్రీధర్ బాబు, నరేష్, ఏఎన్ఎం సావిత్రి, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివరాత్రి యాదగిరి జన్మదిన వేడుకలు

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ట్రస్ మా నేతలు**



**కుత్బుల్లాపూర్, జులై 25 (నినాదం న్యూస్)**

ప్రైవేట్ పాఠశాలల రాష్ట్ర ట్రస్మా వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, అభిమానులు, ట్రస్మా నేతలు, చైతన్య విద్యానికేతన్ హై స్కూల్ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జె.నాగరాజు, ప్రధాన కార్యదర్శి జి.అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శివరాత్రి యాదగిరి జన్మదిన వేడుకలకు రాష్ట్ర ట్రస్మా అసోసియేట్ అధ్యక్షులు పి.ఎల్.ఎన్.రెడ్డి, రాష్ట్ర అడ్వసర్ వి.రామక్రృష్ణ, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ డి.శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై శివరాత్రి యాదగిరి కి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందిం చి, కేక్ కట్ చేయించి మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల సందర్భంగా మేడిపల్లి మండల్ ట్రస్మా అధ్యక్షులు రవిందర్ రావు, కార్యదర్శి శ్రీనివాస్ మ, ఉప్పల్ మండల్ ట్రస్మా అధ్యక్షులు సాగర్, కుత్బుల్లాపూర్ మండల్ అధ్యక్షులు కె.శ్రీనివాస్ చారి, సెక్రటరీ తిరుపతి రెడ్డి,ట్రెసరర్ శ్రీకాంత్, బాలానగర్ మండల్ అధ్యక్షులు సుశీల్ కుమార్, కార్యదర్శి ఎమ్.కాశిరెడ్డి,ట్రెసరర్ తబస్సుమ్, ఘట్కెసర్ మం డల్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్, సెక్రటరీ దేవ దానమ్, బాచుపల్లి మండల్ సెక్రటరీ ఆంజనే యులు, జిల్లా ప్రతినిధి అల్తఫ్ మదర్,మొజేస్, సంజీవరావు, ఛాయాదేవి,వనజ అశోక్, కూకట్ పల్లి మండల్ ప్రెసిడెంట్ కమలాకర్, సెక్రటరీ రవి బాబు, ట్రెసరర్ సుబ్రహ్మణ్యం, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శంకర్, గిరి,నందరెడ్డి,కాప్రా మండల్ ప్రెసిడెంట్ మనోహర్ తదితరులు హాజరై శివరాత్రి యాదగిరి దంపతులకు పూలమాలలు వేసి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చైతన్య విద్యా నికేతన్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యా యులు శివరాత్రి యాదగిరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.లెనిన్ నగర్ చైతన్య విద్యా నికేతన్ విద్యార్థులు ఉపాధ్యాయులు హాజరై శివరాత్రి యాదగిరి దంపతులను ఘనంగా సన్మానించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో



**మునగాల,జులై 25 (నినాదం న్యూస్):**

మునగాల మండల పరిధిలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మునగాల ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా వైద్యశాలలోని పలు రికార్డులను,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేసారు. అలాగే వైద్యశాలకు వచ్చిన పేషెంట్లను అసౌక్యారం కలిగించకుండా వారికి వైద్య పరీక్షలు నిర్వహించి సకాలంలో వైద్య సేవలను అందించాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పులు, రికార్డులు నిర్వహణ అంశాలపై ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు మరింత చేరువగా నాణ్యమైన సేవలు అందించ డానికి ప్రభుత్వం అందించే ఆరోగ్య సేవల పట్ల అవగాహన పెంచాలని, ఆరోగ్య కేంద్రానికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారు. ఇన్ పేషంట్స్ వారి గురించి వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీశైలం,స్టాఫ్ నర్సు సునీత, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భవాని మెడికల్ షాపు రాంబాబు మృతి





**మునగాల,జులై 25 (నినాదం న్యూస్):**

మునగాల మండల కేంద్రం స్థానిక గణపవరం సెంటర్లో ఉన్న భవాని మెడికల్ స్టోర్ యజమాని పెరంబదూరి రామకృష్ణ అలియాస్ మెడికల్ షాప్ రాంబాబు గురువారం తాడువాయి స్టేజి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. పూర్తి వివరాల్లోకెళ్తే మునగాల మండల కేంద్రంలో అందరికీ మెడికల్ షాప్ రాంబాబుగా సుపరిచితుడైన రామకృష్ణ, గత కొన్ని సంవత్సరాల క్రితం మండల పరిధిలోని తాడువాయి గ్రామం నుంచి మునగాలకు వలసవచ్చి భవాని మెడికల్ స్టోర్ పేరిట మెడికల్ షాపును నిర్వహిస్తున్నాడు. ఈయన స్వస్థలం తాడువాయి కావడంతో తన వ్యవసాయ పనుల నిమిత్తం తాడువాయి వెళ్లి తిరిగి మోస్తుంది మునగాలకు వస్తున్న క్రమంలో తాడువాయి స్టేజి వద్ద అతివేగంగా వస్తున్న కారు అదుపుతప్పి ఇతని మోటార్ సైకిల్ కి ఢీకొట్టంతో తలకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడ సంఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని సూర్యాపేటలోని ఏరియా హాస్పిటల్ కు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. రాంబాబు కుమారుడు కార్తీక్ విదేశాలలో ఉండడంతో అతను వచ్చేవరకు సూర్యాపేట ఏరియా హాస్పిటల్ లోనే మృతదేహాన్ని భద్రపరిచారు. కుమారుడు శనివారం స్వగ్రామానికి చేరుకుంటాడని ఆరోజే దహన సంస్కారాలు నిర్వహిస్తున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు మునగాల సీఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జలమండలి మేనేజర్‌గా కృష్ణమాచారి

**అల్వాల్, జూలై 25 (నినాదం న్యూస్)**

అల్వాల్ జలమండలి మేనేజర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎన్ కృష్ణమాచారి మల్లికార్జున నాయక్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో పదవి బాధ్యతలు తీసుకున్నారు. ఆయనకు సిబ్బంది నాయకులు సాదరంగా ఆహ్వానించి శాలువలతో సత్కరించారు. సిబ్బంది శేఖర్, సత్యనారాయణ భీమారావు నాయకులు సురేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, అరుణ్ రాజు పాల్గొన్నారు.



## చెరువులో పడి మహిళ మృతి

**జవహర్ నగర్, జూలై 25: నినాదం న్యూస్,**



అంబేద్కర్ నగర్ చెరువులో పడి మహిళా మృతి చెందింది. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం... జవహర్ నగర్ కార్పొరేషన్ కార్మికనగర్ లో రంగస్వామి, భార్య నాగమ్మ, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసముంటున్నారు. నాగమ్మ(40) పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. నాగమ్మ ఆధ్యాత్మికతతో ఉంటూ దేవుడు ఆవహించినట్లు ప్రవర్తిస్తుంది. ఈ నెల 24న ఇంట్లో చెప్పకుండ బయటకు వెళ్ళిన నాగమ్మ తిరిగి రాలేదు. ఆమె కోసం చుట్టప్రక్కల, బంధువుల వద్ద వెతికన సమాచారం లభించలేదు. అంబేద్కర్ నగర్ చెరువులో ఓ మహిళ మృతదేహం కనిపించిందని... స్థానికులు కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వగా నాగమ్మనే అని గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ దవాఖానాకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బోనాల ఉత్సవాలను జయప్రదం చేయండి

**- టీం ఎన్ ఎన్ సి బాయ్స్ సభ్యులు**

**మల్కాజిగిరి, జూలై 25(నినాదం న్యూస్)**

బోనాల సందర్భంగా జూలై 28 వ తేదీన ద్వారకాపురి కాలనీ పోచమ్మ గుడి దేవాలయం వద్ద నుండి బోనాల ఉత్సవాలను జరుపుకోవాలని టీం ఎన్ ఎన్ సి బాయ్స్ ఆధ్వర్యంలో బోనాల సందర్భంగా జూలై 28 వ తేదీన ద్వారకాపురి కాలనీ పోచమ్మ తల్లి దేవాలయం నుండి జరిగే బోనాల ఉత్సవాల కార్యక్రమం లో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టీం సభ్యులు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ నుండి ప్రారంభమై పోచమ్మ గుడి దగ్గర ముగిసే వరకు ప్రతి స్తంభానికి లెడ్ పిక్సెల్ లైటింగ్ బోర్డులు (15 నోలు) (పరిమాణం 8ఐ4), గుడి దగ్గర 3-4 తెల్లటి గుడారాలు, అమ్మవారు విగ్రహంగుడి దగ్గర ల్యాండ్ స్కేపింగ్, శ్రీలక్ష్మీనరసింహస్వామి కాలనీ ప్రవేశ ద్వారం నుండి ఆలయానికి ప్రతి స్తంభానికి మైక్ ఏర్పాటు చేయబడుతుందని, 2పిన్ డీజే,బాక్స్ ట్రస్(20ఐ60) బోనాలు రోజున (అంటే జూలై 28న) సాయంత్రం 5 గంటల నుండి వార్డులలో, తొట్టెల ఊరేగింపు,పోతరాజుల నృత్యాలు ఆటల పాటలతో డీజే సాంగ్స్ ఊరేగింపు ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి దయచేసి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాల్గొనాలని, కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమతం ఉండాలి

**- కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్**



**అల్వాల్, జూలై 25 (నినాదం న్యూస్)**

భారీ వర్షం కారణంగా సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ ఆధ్వర్యంలో కృష్ణానగర్. దిల్షుఖ్ బస్తిలో వర్షాకాలంలో దోమల ద్వారా డెంగ్యూ మలేరియా. చికెన్ గున్యా. వ్యాధులను ఏ విధంగా అరికట్టాలి అనే అవగాహన కార్యక్రమంలో ఏఎంఓహెచ్. మంజుల, ఎంటమాలజీ, శానిటేషన్, యుసిడి, స్వయం సహాయక మహిళ గ్రూపుల సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ యాంటీ లార్వల్ ఆపరేషన్, ఇంటింటికి అవగాహన కరపత్రాలు, స్టిక్కర్లతో ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా కాలనీలో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్య పరిష్కరించండి

**అల్వాల్, జూలై 25 (నినాదం న్యూస్):**



అల్వాల్ సర్కిల్ కానాజిగూడ శోభ గార్డెన్. డీ మార్ట్ పక్కన రోడ్డును ఆక్రమిస్తూ నూతనంగా విచ్చలవి డిగా డబ్బాలో ఏర్పాటు చేసి వ్యాపా రం సాగిస్తున్నారు. దీంతో ట్రాఫిక్కు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వాహనదారులు, పాదాచార్యులు కష్టమైపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే సమస్య పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. పక్కన గల పరిసరాల ప్రాంతాలకు కాలనీలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# రెనే హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత ఐవిఎఫ్ క్యాంప్

**కరీంనగర్, జూలై 25(నినాదం న్యూస్ )**

వరల్డ్ ఐవిఎఫ్ ఎంబ్రియాలజీ డే ను పురస్కరించు కొని నేడు సీనియర్ గైనకాలజిస్ట్ ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డా.బంగారి రజనీ ప్రియదర్శిని ఆధ్వర్యంలో స్థానిక రజనీ ఫెర్టిలిటీ సెంటర్ కరీంనగర్ లో పిల్లలు లేని దంపతులకు ఉచిత ఇవిఫ్ వైద్య శిబిరం నిర్వహిం చడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత ప్రొ డా.బంగారి స్వామి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.బంగారి రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ, నేడు ప్రపంచంలో సుమారు ఎనిమిది నుండి పది శాతం మంది పిల్లలు లేని సమస్యతో బాధపడుతున్నారు అని మన భారత దేశంలో సుమారు పదిహేను నుండి ఇరవై అయిదు శాతం ప్రజలు ఈ సమస్యతో బాధపడుతున్నారు అని రాబోయే కాలంలో ఇది ప్రధాన సమస్యగా తయారవు తొంది అని అన్నారు. ఈ సమస్యకు ప్రధాన కారణాలు ఆలస్యంగా వివాహం చేసుకోవడం, పిల్లలు ఆలస్యంగా కనడం, వృత్తి పరమైన కారణాలు, జంక్ ఫుడ్ తినడం, స్థూలకాయం, ఆల్కహాల్



తీసుకోవడం, ధ్రోగ తాగడం, వాతావరణ మార్పులు అని అన్నారు, ఈ సమస్యను స్త్రీ, పురుషులు సమాన భాధ్యత అని అన్నారు. ఉత్తర తెలంగాణాలోనే అత్యధిక సక్సెస్ రేటు కలిగి ఉండడంలో మా సిబ్బం ది పాత్ర ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెనే హాస్పిటల్స్ చైర్మన్ ప్రొ డా. బంగారి స్వామి మాట్లాడుతూ, రజనీ ఫెర్టిలిటీ సెంటర్ లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన ల్యాబ్ ఉందని డా. రజనీ ప్రియదర్శిని నిరంతరం ఒక విద్యార్థినిలా నేర్చుకుంటూ ఇవిఫ్ చికిత్సా విధానంలో క్రొత్త పద్ధతు లను పాటిస్తూ పిల్లలు లేని ఎంతో మంది దంపతుల కలలను సాకారం చేస్తున్న ఆమె కృషిని అభినంది చారు. ఇన్ఫర్టిలిటీ చికిత్సా అనేది ఎంతో కృషితో ఒక సమిష్టి కృషి వల్ల విజయవంతం అవుతుందని అన్నారు. ఈ చికిత్స కోసం రెండు తెలుగు రాష్ట్రాల నుండి వస్తున్న వారికి నివాస వసతి కూడా ఉచితంగా అందించే విధంగా ఏర్పాట్లు చేయబోతున్నామని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి సుమారు 120 మంది హాజరైనారు. ఈ కార్యక్రమంలో గుండె వైద్య నిపుణులు డా. దినకర్ తాటిమట్ల, జనరల్ ఫీజిషి యన్ డా.నిఖిల్ లక్ష్మణ్, ఎంబ్రియాలజిస్ట్ డా.ప్రదీప్, అనస్థీషియా వైద్యులు డా.దామోదర్ రెడ్డి, డా.మౌనిక, డా. అవనిజ, బయోమెడికల్ ఇంజనీర్ రతన్, హాస్పిటల్ జనరల్ మేనేజర్ అరవింద్ బాబు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలు

**బెల్లంపల్లి జూలై 25 (నినాదం న్యూస్)**

ఈనెల 20న హైదరాబాదులో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీ నారాయణ సూచనల మేరకు ఉమ్మడి ఆదిలా బాదు జిల్లాకు ఎన్నికల పర్యవేక్షకులుగా మహాసభ ఉపాధ్యక్షులు నలుమాసు కాంతయ్య,రాష్ట్ర కార్యదర్శి ముక్తా శ్రీనివాస్ లను నియమించినట్లు మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ సంఘం నాయకులు రేణికుట్ల శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. త్వరలో రాష్ట్ర,జిల్లా ఎన్నికలను నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎన్నికలను త్వరలో నిర్వహించడానికి ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఎన్నికలలో పాల్గొనడానికి మహాసభ సభ్యత్వం ప్రకారము 25మందికి ఒక జిల్లా కౌన్సిల్ సభ్యుల పేర్లు తెలియజేయాలని కోరారు.రాష్ట్ర ఎన్నికల సందర్భంగా పట్టణ మండల సభ్యత్వం ప్రకారంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా 200మంది సభ్యులకు ఒక సభ్యుని పేరును తెలియజేయాలని,అన్ని పట్టణ మండల సంఘాల అధ్యక్షులకు సమాచారం అందించినట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అనుబంధ సంఘాల కమిటీలు,జిల్లా



కార్యవర్గం అంతా కూడా ఎన్నికల కోడ్ వచ్చినందున రద్దు చేయడం జరుగుతుందని, గురువారం నుండి జిల్లా ఆర్యవైశ్య మహాసభకు సంబంధించిన ఎ విషయమైన జిల్లా ఎన్నికల పర్యవేక్షకులు నలుమాసు కాంతయ్య,ముక్త శ్రీనివాస్‌ల సలహాల సూచనల మేరకు నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు.పట్టణ మండల అధ్యక్షులు ఈ నెల 31వరకు జిల్లా కౌన్సిల్ సభ్యుల పేర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల పేర్లు వాట్సాప్ లేదా మీ లెటర్ ప్యాడ్ల ద్వారా, గ్రూపులో కాని పర్సనల్‌గా పంపించాలని ఆయన తెలిపారు.

## కేంద్రం వంచించినా రాష్ట్రం కరుణించింది

**మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

**కరీంనగర్, జూలై 25(నినాదం న్యూస్ )**



కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరుగగా, రాష్ట్ర బడ్జెట్ వల్ల తెలంగాణ ప్రజలకు న్యాయం చేకూరిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ పేర్కొన్నారు.గురువారం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై ఆయన వ్యాఖ్యానిస్తూ కేంద్ర బడ్జెట్ నిరాశపర్చగా, రాష్ట్ర బడ్జెట్ సంతోషం కలిగించదన్నారు. అన్నివర్గాల ప్రజల ప్రజలను సంతృప్తి కలిగించేలా ఉందని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయం, విద్య, మహిళా, మైనార్టీ టీల సంక్షేమానికి పెద్దపీట వేయడం రేవంత్ రెడ్డి సర్కార్ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ బడ్జెట్ పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా ఉందని ఆయన కొనియాడారు. హార్టికల్చర్ కోసం ఈ బడ్జెట్లో రూ.737 కోట్లు కేటాయింపు, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవడమే కాకుండా నాణ్యమైన విత్తనాలను అందించేందుకు అవసరమైన చర్యలకు పూనుకోవడం ద్వారా ప్రభుత్వం రైతులకు మేలు చేకూర్చనున్నదని ఎమ్మెల్యే సత్యనారాయణ పేర్కొన్నారు. గూడు లేని నిరుపేదలకు సొంతింటి కల సాకారం చేసేలా ఈ బడ్జెట్ రూపకల్పన చేశారని, 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్ల చొప్పున మొత్తం రాష్ట్రంలో 4లక్షల 50 వేల గృహాల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోవడం నిరుపేదలకు వరమని ఆయన పేర్కొన్నారు.

# నిబద్ధతగల కార్యకర్తను కోల్పోయాం



- లెనిన్ అంత్యక్రియలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

**పాలేరు జూలై 25(నినాదం న్యూస్)**

సిపిఐ(ఎం) పట్ల అత్యంత విశ్వాసము, అంకితభావం, నిబద్ధత కలిగిన కార్యకర్తను కోల్పోయామని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం మండలంలోని ముజాఫురం గ్రామంలో గుండెపోటుతో మరణించిన పార్టీ మాజీ మండల కమిటీ నాయకులు చావ లెనిన్ భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ చావా లెనిన్ పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐ ఉద్యమాల్లోను, డివైఎఫ్ఐ, రైతు సంఘం నాయకునిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేసి ప్రజల ఆదరాభిమానాలు పొందారన్నారు. లెనిన్ ఆకస్మిక మరణం పార్టీ అభివృద్ధికి తీరని లోటు అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లెనిన్ అంత్యక్రియల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, బుగ్గవీటి సరళ, సిపిఐ నాయకులు భాగం హేమంతరావు పాల్గొని నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, రాసాల కనకయ్య, తోటకూరి రాజశేఖర్, ఏలూరి రంగారావు, గుగులోతు రామచంద్రు, ఏలూరి రామారావు, గుగులోతు వీరు, ఎలమద్ది వెంకటేశ్వర్లు, ఎల్లమద్ది లెనిన్ బిజెపి నాయకులు నున్న రవికుమార్, కాంగ్రెస్ నాయకులు గుడిమల్ల మధు, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితో దోస్తీ కోసమే కాంగ్రెస్ పై కేసీఆర్ విమర్శలు

**-కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్**



**భీమదేవరపల్లి జూలై 25 (నినాదం న్యూస్) :** తెలంగాణకు కేంద్ర బడ్జెట్ లో మొండిచేయి చూపిన మాట్లాడని కెసిఆర్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జనరంజక బడ్జెట్ ను విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ గురువారం ఒక ప్రకటనలో అన్నారు. రైతులకు, వ్యవసాయ కూలీలకు,మహిళలకు బడ్జెట్లో పెద్దపీట వేసినా, స్పష్టమైన కేటాయింపులు లేవని కేసీఆర్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. రైతు ప్రభుత్వాన్ని పట్టుకొని రైతు శత్రువు ప్రభుత్వం అనడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసినా,కేసీఆర్ ఒక్క మాట కూడా మాట్లాడలేదని, భవిష్యత్తులో బి ఆర్ ఎస్ పార్టీని బిజెపిలో విలీనం చేసిన ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్దన్న కెసిఆర్, ఇప్పుడు అదే మీడియా పాయింట్ లో బడ్జెట్ పై మాట్లాడుతున్నాడని అన్నారు. కెసిఆర్ మాయ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ప్రజా సంక్షేమం కోరి ప్రవేశపెట్టిన బడ్జెట్, వ్యవసాయానికి పెద్దపీట వేయడంతో అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇస్తే.. గత పదేళ్ల కెసిఆర్ ప్రభుత్వం అప్పులకే ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ప్రజారంజక బడ్జెట్ పై కేసీఆర్ విమర్శలు చేయడం పట్ల మండిపడ్డారు.

# మలబార్ గోల్డ్ డైమాండ్స్ షోరూంలో 'ఆర్టిస్ట్రీ' షో



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 25 (నినాదం న్యూస్) :** మలబార్ గోల్డ్, డైమాండ్స్ నిజామాబాద్ షోరూంలో గురువారం "ఆర్టిస్ట్రీ" బ్రాండెడ్ జ్యువలరీ షో" ఒక విశిష్ట ఆభరణాల ప్రదర్శన నిర్వహించారు. ఈ నెల 25 జూలై నుండి 28 వరకు నిజామాబాద్ లో ఆర్టిస్ట్రీ – బ్రాండెడ్ జ్యువలరీ షో ప్రదర్శనలో బంగారం, వజ్రాభరణాలు, జాతి రత్నాభరణాలను ప్రదర్శనకు ముఖ్య అతిథిగా నిజామాబాద్ నగర మేయర్ దండు నీతి కిరణ్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ప్రదర్శనను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్, డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం "మైన్" ధ్రువీకరించిన వజ్రాభరణాలు, వివాహం, పార్టీ సంబరాల కోసం, "ఎరా" అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, "ప్రెష్యా" జాతిరత్నాభరణాల సముదాయం, "ఎత్నిక్స్" హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు, "జోల్" అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులు దోచుకుంటాయి, "డివైన్" భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం "స్టార్లెట్" పిల్లల ఆభరణాలు సమకూర్చారు అని అన్నారు. ఈ "ఆర్టిస్ట్రీ షో"లో, 100 శాతం నిజమైన ఆఫర్లను ఆస్వాదించండి. బంగారు ఆభరణాల వేల్యూ ఎడిషన్ పై 25 శాతం వరకు తగ్గింపు, స్టడెడ్ జ్యువెలరీ వేల్యూ ఎడిషన్ పై ఫ్లాట్ 25 శాతం తగ్గింపు, వజ్రాల విలువపై 25 శాతం వరకు తగ్గింపులు ఉన్నాయని తెలిపారు. ఈ స్టోర్ హెడ్ అక్షయ్, మేనేజర్ ప్రశాంత్, క్రాంతి, వినియోగదారులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల్లో, గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి





**-జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్**

**వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 25 (నినాదం న్యూస్)** మున్సిపాలిటీల్లో, గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం ఉదయాన్నే వనపర్తి, పాన్గల్ మండలాల్లో పర్యటించి పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యం, అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, పాటశాల విద్యార్థులతో మాట్లాడి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. ఉదయాన్నే వనపర్తి మున్సిపాలిటీలోని 10 వ వార్డులో తిరిగి డ్రైన్ ల పరిస్థితి పరిశీలించారు. ఖాళీ ప్లేట్లలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను ప్లాటు యజమానులు తొలగించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని, యజమానులు శుభ్రం చేయని పక్షంలో మున్సిపాలిటీ ద్వారా శుభ్రం చేయించి యజమాని పై జరిమాన విధించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. డ్రైన్ లు ఎప్పటి కప్పుడు శుభ్రం చేస్తూ నీరు సాఫీగా వెళ్లే విధంగా చూసుకోవాలని సూచించారు. గోప్లాపూర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అదే గ్రామంలో నర్సరీ ని సందర్శించి వన మహొత్సవ కార్యక్రమానికి ఉపయోగిస్తున్న మొక్కలను పరిశీలించారు. రెమద్దుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఆయన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించడమే కాకుండా విద్యార్థులతో ముచ్చటించారు. బోధిస్తున్న మాధ్యమం పై వివరాలు తెలుసుకొని విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. అనంతరం పాన్గల్ మండలంలో పర్యటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, ఎంతమంది ఒ.పి లు వచ్చారు అనేది రిజిస్టర్ లు పరిశీలించారు. పి హెచ్ సి లో ఉన్న మందుల నిలువలు, సమస్యల పై ఆరా తీశారు. కస్తూర్బా పాఠశాలను సందర్శించి మౌలిక సదుపాయాల మరమ్మతు పనులను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పానగల్ తహసిల్దార్ కార్యాలయంలో సందర్శించి ధరణి దరఖాస్తుల పరిష్కారం పై వివరాలు తీసుకున్నారు. త్వరగా పరిష్కరించి ఆర్డీఓ లాగిన్ కు పంపించాలని తహసిల్దార్ ను ఆదేశించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, పానగల్ తహసిల్దార్, ఎంపీడీఓ తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

## ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**గరిడేపల్లి, జూలై 25 (నినాదం న్యూస్):**



హుజూర్ నగర్ నియోజకవర్గం లోని పలు పోలీస్ స్టేషన్లలను సూర్యాపేట జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో భాగంగా గరిడేపల్లి పోలీస్టేషన్ ను ఆయన సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను,రికార్డులను పరిశీలించి మండలానికి సంబంధించిన సమస్యాత్మక గ్రామాలపై ఆయన ఆరా తీశారు. స్టేషన్ లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను,నేరాలు జరుగుతున్న తీరును ఆయన సంబంధిత ఎస్ఐను అడిగి తెలుసుకున్నారు. పోలీసే స్టేషన్ పరిధిలో ఎక్కువగా జరుగుతున్న సంఘటనలు వాటిపై నమోదయిన కేసులు, వాటిని అదుపు చేసే విషయంలో తీసుకుంటున్న చర్యలపై సంబంధిత ఎస్ఐను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో అతిపెద్ద రెండవ మండలమైన గరిడేపల్లిలో పోలీస్ సిబ్బంది తక్కువగా ఉన్నారని ఎస్పి దృష్టికి విలేకరులు తీసుకురాగా పరిశీలిస్తామని తెలిపారు. రాజకీయ చైతన్యవంతమైన గ్రామాలు చాలా ఉన్నాయని, ఇటీవల కొన్నిచోట్ల దొంగతనాలు ఎక్కువయ్యాయని విలేకరులు అడుగగా నేరాలు, దొంగతనాలు జరుగకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట కోదాడు డిఎస్పి శ్రీధర్ రె డ్డి,హుజుర్ నగర్ సిఐ చరమందరాజు,ఎస్ఐ ఈట సైదులు,ఏఎస్ఐ రాములు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కాశ కాలనీలో ఫీవర్ సర్వే



**భీమదేవరపల్లి జూలై 25 (నినాదం న్యూస్) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని కాశ కాలనీలో గురువారం రోజు ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగింది. కాలనీ వాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సిబ్బంది మందులు ఇచ్చారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఇంటి పరిసర ప్రాంతాలలో కూలర్లు, డ్రమ్ములు, కొబ్బరి బోండాలు, పలిగిన కుండలలో నీటి విలువ ఉండకుండా చూసుకోవాలని మురుగునీరు నిల్వ ఉండకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బంది తగు సూచనలు చేశారు. దోమలు కుట్టకుండా కిటికీలకు డోర్లకు దోమతెరలు వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగర ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రెహమాన్, డాక్టర్ రుబీనా, కె ఎల్ ఎం స్వామి, అజిత, ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంట కలుస్తున్న మానవత్వం

**-తల్లి శవం ముందు పెట్టుకొని ఆస్తి కోసం కూతుర్లు గొడవ**

**కోదాడ,జూలై 25 (నినాదం న్యూస్):** మానవత్వం మంట కలిసిపోతుంది. బంధాలు ,బంధుత్వాలు ఆప్యాయతలు, అనురాగాలు నేటి సమాజంలో చోటు లేకుండా పోతున్నాయి. అంతా డబ్బు, మనిషిని, మనిషి బతుకును అక్షరాల డబ్బే శాసిస్తుంది... డబ్బు యొక్క ప్రాధాన్యతను తెలిపేలా కోదాడ పట్టణంలో ఓ సంఘటన చోటుచేసుకుంది. కన్నతల్లి శవమై కండ్ల ముందే ఉన్న కడుపున పుట్టిన ముగ్గురు బిడ్డలు తమకు రావలసిన ఆస్తి కోసం తగువపడటం పలువురుని ఆశ్చర్యాన్ని కలిగించింది. వివరాల్లోకెళితే పట్టణంలోని పాత పోస్ట్ ఆఫీస్ వీధిలో నివాసముంటున్న వెల్దినేని నాగమణి (85) బుధవారం కాలం చేసింది. నవ మాసాలు మోసిన తల్లిని కాటికి సాగనంపాల్సిన కూతుర్లే తమకు వాటాలు తేల్చాలంటూ గొడవకు దిగారు. ముగ్గురు కూతుర్లు మధ్య ఉన్న గొడవతో శవం రోడ్డుపైనే ఉంది. ముగ్గురికి తనకున్న ఆస్తిని మూడు వాటాలుగా చేసినప్పటికీ తనకున్న నాలుగో వాటాకు సంబంధించి కూతుర్లు గొడవ పడుతున్నట్లు సమాచారం.. ఆస్తికోసం కన్నతల్లిని అలా రోడ్డుపై ఉంచడం పై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. తల్లి చనిపోకముందు 20 రోజుల నుండి ఎవరో పట్టించుకోకపోవడంతో ఆ తల్లి రోడ్డుపైనే ఉండి, రోడ్డుపైనే తింటూ తనువు చాలించింది. చివరకు పెద్ద మనుషులు జోక్యం చేసుకొని ఎట్టకేలకు ముగ్గురు కూతుళ్లకు అల్లుళ్లకు సర్ధి చెప్పడంతో గురువారం సాయంత్రం మృతదేహానికి అంత్యక్రియలు చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలోపేతం కావాలి



వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 25 (నినాదం న్యూస్) స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి బలోపేతం కావాలని బిజెపి పెబ్బేరు రూరల్ మండలం అధ్యక్షులు నేతుల నారాయణ అన్నారు గురువారం మండల కార్యవర్గ సమావేశం గుమ్మడం గ్రామంలో మండల అధ్యక్షుడు నేతుల నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ యొక్క మండల కార్యవర్గ సమావేశంలో రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి అదేవిధంగా మండలంలోని వ్యవసాయ రాజకీయ సమస్యల గురించి తీర్మానాలు ప్రవేశపెట్టడం జరిగింది. మండల అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ రేపు జరగబోయే అన్ని స్థానిక ఎలక్షన్లో భారతీయ జనతా పార్టీ తరపున అభ్యర్థులుగా నిలబడడానికి కార్యకర్తలందరూ సంసిద్ధులు కావాలని కోరడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గౌని వేమారెడ్డి పాల్గొని మండలంలోని ముఖ్య నాయకుల ఉద్దేశించి పార్లమెంట్ ఎలక్షన్ లో టిఆర్ఎస్ బలహీన పడిందని అదేవిధంగా ఏడు నెలల కింద ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతూ ఎలక్షన్ ముందు ఒక మాట ఓట్లు వేయించుకొని అధికారంలో వచ్చిన తర్వాత ఒక మాట ప్రజలను మోసగించే విధంగా ప్రజలను తమ పార్టీకి ఓట్లు వేయడానికి ఉపయోగించుకుని సాధ్యం కానీ హామీలను ఇవ్వడం జరిగిందని అన్నారు కాబట్టి ప్రజలందరూ స్థానిక ఎలక్షన్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకి అండగా నిలబడాలని వారు కోరడం జరిగింది అనంతరం సర్పంచుల మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత విధానాల గురించి గత ప్రభుత్వము టిఆర్ఎస్ మోసపూరిత విధానాల పట్ల బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో వనపర్తి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎలక్షన్స్ వెంటనే నిర్వహించాలని గ్రామాలు అభివృద్ధి చెందుతున్న దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పడం జరిగింది ఈ యొక్క సమావేశాన్ని ఉద్దేశించి ఓబీసీ మర్చే వనపర్తి జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ ఎలక్షన్ కు ముందు ఏదైతే బీసీలకు ఉన్నటువంటి 23% రిజర్వేశాన్ని 42 శాతానికి పెంచి వెంటనే స్థానిక సంస్థల ఎలక్షన్స్ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు నాగరాజ్ యాదవ్ రఘు శ్రీరంగాపూర్ మాజీ బిజెపి అధ్యక్షులు వెంకటస్వామి మండల ఉపాధ్యక్షులు ప్రకాష్ శెట్టి దేవేందర్ నాయుడు మండల సీనియర్ నాయకులు మురళి చారి మండలంలోని వివిధ గ్రామాల బూతు అధ్యక్షులు కిరణ్ గోవిందు శివ సాయి కుబేర్ శ్రీనివాస్ గౌడ్ వీరశేఖర్ పురుషోత్తం వెంకటేష్ వడ్ల రామయ్య వీరస్వామి నాయుడు తదితర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పార్కింగ్ లుగా మారిన ఫ్లైఓవర్ వంతెనలు

**-లారీల అడ్డాగా మారిన బెల్లంపల్లి ఫ్లై ఓవర్ వంతెనలు**

**-ఫ్లై ఓవర్ ల కిందే లారీలు,బస్ లు,షెడ్ ల ఏర్పాటు**

**-పట్టించుకోని మున్సిపల్ అధికారులు**



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 25 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని రెండు ఫ్లైఓవర్ ల కింద స్థలాలు భారీవాహనాలకు పార్కింగ్ లుగా మారడం చర్చనీయాంశమైంది.ఈ రెండు ఫ్లైఓవర్ల కింద లారీలు,కొంతమంది బస్సులు,అనుమతులు లేకుండా టేలాలు ఏర్పాటు చేసుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.ఫ్లై ఓవర్ వంతెనల కింది భాగాన్ని కొంతమంది లారీ యజమానులు తమ పార్కింగ్ ల అడ్డాగా మార్చుకున్నారు.కాల్ టెక్స్ ఫ్లైఓవర్ వంతెన కింద ఇష్టారాజ్యంగా వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేయకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో దుకాణాల సముదాయాలు నిర్మించినప్పటికీ వాటిని సంబంధిత లబ్ధిదారులకు అధికారులు కేటాయించకపోవడంతో ఫ్లైఓవర్ కింద స్థలాలు ఇష్టారాజ్యంగా కబ్జాలకు గురవుతున్నా మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంలోని ఆంతర్యం ఏమిటని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### ఫ్లైఓవర్ వంతెనల క్రింద ఎలాంటి నిర్మాణాలు ఉండరాదు

నిబంధనల ప్రకారం ఫ్లై ఓవర్ లు కట్టే ముందే ఫ్లైఓవర్ వంతెన ల పక్కన స్థలాలను ఆయా గ్రామపంచాయతీలు,మున్సిపాలిటీ ల పేరు మీద రిజిస్ట్రేషన్ అయిన తరువాతనే జాతీయ రహదారుల శాఖ ఫ్లై ఓవర్ వంతెన నిర్మాణాలు చేపడతారు.వాటి కింద ఎలాంటి వ్యాపార లావాదేవీలు,పార్కింగ్ లు చేపట్టరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ బెల్లంపల్లిలో నియమ నిబంధనలు పాటించకుండా కొంతమంది లారీ యజమానులు,ఇతరులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తుంది.కాగా ఈ ఫ్లై ఓవర్ ల కింద స్థలాలను ఆక్రమించడంలో కొంతమంది రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతోనే ఈ తతంగం అంతా యదేచ్ఛగా సాగుతుందని అందుకే మున్సిపల్ అధికారులు సైతం కిమ్మనకుండా వ్యవహరిస్తున్నట్లు పలు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.ఫ్లై ఓవర్ ల కింద ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరిగి ప్రమాదానికి గురైనా జాతీయ రహదారుల విభాగాలకు ఎలాంటి సంబంధం ఉండదు.సంబందిత బాదితులకు కనీసం ప్రమాద భీమా కూడా వర్తించని పరిస్థితులుంటాయని తెలిసి కూడా మున్సిపల్ సిబ్బంది చూసి చూడనట్లుగా చోద్యం చూస్తున్నారు.ఈ వ్యవహారం పలు అనుమానాలకు ఆజ్యం పోసే విధంగా మున్సిపల్ అధికారులకు చేతులు తడుపుతే చాలు యదేచ్ఛగా ఎక్కడైనా భారీ వాహనాలు నిలుపుకోవచ్చన్నారు.

# చర్చ గోష్టిని విజయవంతం చేయండి




**మంథని టౌన్ జూలై జూలై 25 (నినాదం న్యూస్)** కరీంనగర్ జిల్లా రాజకీయ చరిత్రపై మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలో చేపట్టిన చర్చ గోష్టిని విజయవంతం చేయాలని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేలా మారుతి కోరారు. గురువారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 28న మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలో కరీంనగర్ ఫిలిం భవన్ లో ఉమ్మడి జిల్లా రాజకీయ చరిత్రపై చర్చ గోష్టి నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు రాజకీయంగా ఎంతో చరిత్ర ఉందని ఇక్కడ ప్రజా ప్రతినిధులుగా గెలుపొందిన వారు దేశ రాజకీయాలను శాసించే విధంగా ముఖ్యమంత్రిగా ప్రధాన మంత్రి స్థాయికి ఎదిగారని ఆయన పేర్కొన్నారు. ఇక్కడి రాజకీయ చరిత్రను వెలుగు తీసేందుకే చర్చ గోష్టి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజకీయ చరిత్ర గోష్టి పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ సమావేశంలో మంథని విద్యార్థి యువత ప్రతినిధులు రామడుగు మారుతి, ఖాజా మొహీనుద్దీన్, గాయకుడు సర్వ చిన్న బాపుపాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలను అరికడదాం సమాజాన్ని కాపాడుదాం!

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 25(నినాదం న్యూస్ ):** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ )ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను అరికడదాం, సమాజాన్ని కాపాడుదాం నినాదం తో యువతలో చైతన్యాన్ని నింపడానికి డివైఎఫ్ఐ కంకణం కట్టుకొని అవగాహన సదస్సులు నిర్వహిస్తుంది, అందులో భాగంగా ఈరోజు కుమురం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా మాదకద్రవ్యాల నిరోధక పోస్టర్ విడుదల చేయడం జరిగింది, ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు, అభివృద్ధి యువతపై ఆధారపడి ఉందని . దేశం వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు నైపుణ్యం అవసరమని అన్నారు.దేశం ఔన్నత్యాన్ని నిలబెట్టగల శక్తి సామర్థ్యాలు యువత సొంతమని తెలిపారు.మార్పు రావాల్సింది యువతలో మార్పు తేవాల్సింది కూడా యువతే. అని అన్నారు.దురదృష్టవశత్తు నేటి యువత తమ కర్తవ్యాన్ని విస్మరించి మత్తులో తెలియాడి జ్ఞానాన్ని విచక్షణను శక్తి సామర్థ్యాలను కోల్పోయి నిర్వీర్యమై, నిస్తేజంగా మారుతున్నారని గంజాయి డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాల వినియోగం వలన యువశక్తి పెడదారి పడుతుందని అన్నారు.యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వెయ్యాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా కంకణం కట్టుకుంది, దీనికి తోడు ప్రభుత్వం కూడా వీటిని పూర్తిగా నిషేధించే విధంగా చట్టం చేయాలి, తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి దందా విస్తరిస్తుంది,



అంతేకాదు కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మాదక ద్రవ్యాలు మహారాష్ట్ర సరిహద్దుల నుంచి పూర్తిగా విస్తరిస్తున్నాయి బడి పిల్లల నుంచి కాలేజీ వరకు ఈ మహమ్మారి చేరుకుంది, బడి పిల్లల నుంచి యూనివర్సిటీ దాకా రోజు కూలి నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగుల వరకు ముఖ్యంగా తిని ప్రముఖులు వ్యాపారవేతలు ఈ మత్తు మహమ్మారికి బానిసలౌతున్నారు, సామాజిక న్యాయం, సాధికారతపై ఏర్పాటైన పార్లమెంటరీ స్థాయి నివేదిక ప్రకారం రాష్ట్రంలో 29 లక్షల మంది మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిసింది, గంజి కొనడానికి డబ్బుల్వి లేదని కన్నవారిని కడా తేర్చిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి, పూర్తిస్థాయిలో జిల్లాలో ఈ మహమ్మారిని తరిమికొట్టేందుకు విద్య సంస్థలలో సదస్సులు ప్రభుత్వం నిర్వహించాలని పూర్తి అవగాహన తీసుకురావాలని మాదకద్రవ్యాలు వ్యాపారం చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని పీడియాట్లు నమోదు చేయాలని కోరారు.యువతను కాపాడాలని జిల్లా కలెక్టర్ ద్వారా పోస్టులు విడుదల చేయడం జరిగింది, ఈ మహమ్మారిని తరిమికొట్టేందుకు డివైఎఫ్ఐ జిల్లాలో ఈనెల 22 నుంచి ఆగస్టు 15 వరకు జిల్లాలో సదస్సులు ర్యాలీలు మరియు సంతకాలను సేకరణలు సేకరించి గంజాయి డ్రగ్స్ నిర్మూలనకై యువతను మంచి దారిలో నడిపించేందుకు సహాయశక్తుల ప్రయ త్నం చేస్తామని అన్నారు జిల్లా కలెక్టర్ గారు స్పందించి డివైఎఫ్ఐ తీసుకున్న నిర్ణయం మంచిది, గంజాయి డ్రగ్స్ నిర్మూలించాలంటే జిల్లాలో ఉన్న అందరి సాకారం అవసరం వీటి పైన ప్రభుత్వము ఇప్పటికే ఒక నిర్ణయం తీసుకుంది దాన్ని అమలు చేసే విధంగా అధికార యంత్రాంగం పనిచేస్తుందని, గంజా యి మొక్కలు నాటే వారిపై డ్రగ్స్ వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని చట్టపరమైన కేసులు నమోదు చేసే విధంగా చర్యలు చేపడతామని అన్నారు, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య తీసుకున్న గంజాయి డ్రగ్స్ ను నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుదాం యువతను ఈ మాదక ద్రవ్యాల పై చెడు దారిన పట్టకుండా అందరి సహాయ సహకారాలు అవసరమని డివైఎఫ్ఐ నిర్వహించే సదస్సులకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందిస్తూ భాగస్వాములు కావాలని డివైఎఫ్ఐ నాయకులు కోరారు. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షురాలు కోరంగి మాల శ్రీ, సిఐటియు జిల్లా అధ్యక్షులు జాదోవ్ రాజేందర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గేడం టీకానంద్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు చాపిడి శ్రావణి, దుర్గం నిఖిల్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# తెలంగాణకు కేంద్ర ప్రభుత్వ పూర్తి సహకారం ఉంది

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు**



**బెల్లంపల్లి జూలై 25 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాన్ని అందిస్తుందని అందుకు నిదర్శనం తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటివరకు 8లక్షల కోట్లకు పైగా వివిధ పథకాలకు నిధులు మంజూరు చేసిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు.మంచిర్యాల జిల్లా తాండూరు మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతు సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్రం వివక్ష చూపుతుందని అనడం సరికాదని అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా వివిధ పథకాలు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 32వేల414కోట్లు,వ్యవసాయ రంగ ఆధునీకరణ,అభివృద్ధి కోసం1 వేయి345 కోట్లు,పన్నుల్లో వాటా కింద1లక్ష96వేల420 కోట్లు,సమగ్ర శిక్ష అభియాన్ కింద 8వేల114 కోట్లు,మహిళలు గర్భిణీలు చిన్నారుల కోసం అంగన్వాడి సౌకర్యాల పెంపు కోసం 9వేల172 కోట్లు,గిరిజన విశ్వవిద్యాలయం కోసం 980కోట్లు,కంపా పథకానికి 4వేల018 కోట్లు,పెన్షన్ల కోసం 2వేల78 కోట్లు,14వ ఆర్థిక సంఘం నిధుల కింద 8వేల769 కోట్లు,15వ ఆర్థిక సంఘం నిధుల కింద 10వేల882 కోట్లు,ప్రధానమంత్రి ఆవాస యోజన కింద 9వేల597 కోట్లు,స్మార్ట్ సిటీ యోజన కింద 5వందల కోట్లు,అమృత్ పథకానికి 3వేల856 కోట్లు,రామగుండం ఎన్ టి పిసి కోసం 10వేల997 కోట్లు,విద్యుత్ రంగ బలోపేతం కోసం7వందల 86 కోట్లు,సాగునీటి ప్రాజెక్ట్ ల నిర్మాణం కోసం 2వేల438 కోట్లు,జాతీయ రహదారుల విస్తరణ కోసం1లక్ష58వేల కోట్లు,రైల్వే అభివృద్ధి కార్యక్రమాల కోసం 34వేల9వందల92 కోట్లు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద 3వేల6వందల72 కోట్లు,జల్ జీవన్ మిషన్ కింద15వందల88 కోట్లు,పిఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద10వేల086 కోట్లు,రైతులకు కనీస మద్దతు ధర చెల్లించి ధాన్యం సేకరించడం కోసం1లక్ష86వేల640 కోట్లు,రైతులకు ఎరువుల సబ్సిడీ కోసం 46వేల కోట్లు,రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ కోసం 6వేల 3వందల38 కోట్లు,వరంగల్, ఆదిలాబాద్ మెడికల్ కాలేజీలకు 240కోట్లు, ఆయుష్మాన్ భారత్ ద్వారా వెల్ నెస్ సెంటర్ల ఏర్పాటు కోసం902 కోట్లు, జాతీయ ఆరోగ్య మిషన్ కింద 6వేల 968 కోట్లు, కరోనా వ్యాక్సిన్ ల కోసం 1800 కోట్లు,స్వచ్ఛభారత్ అభియాన్ కోసం 4వేల418 కోట్లు,ప్రధానమంత్రి స్వనిధి యోజన కింద 8వందల48 కోట్లు,ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద1వేయి425 కోట్లు,రీజనల్ రింగ్ రోడ్డు కోసం 20వేల కోట్లు,ప్రధానమంత్రి ముద్ర యోజన కింద 58వేల471 కోట్లు,విద్యా విభాగంలో వివిధ పథకాల కోసం12వేల548 కోట్లు,షెడ్యూల్ కులాలు,తెగల అభివృద్ధి కోసం 3వేల014 కోట్లు,పర్యాటక రంగ అభివృద్ధి కోసం 958 కోట్లు,మైనారిటీ సంక్షేమ పథకాలు అమలు కోసం12వందల14 కోట్లు కేటాయించగా తెలంగాణ రాష్ట్రానికి మొత్తం 8లక్షల62వేల488 కోట్లు కేటాయించిందని ఆయన పేర్కొన్నారు.కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి ఏనాడు వివక్ష చూపించలేదని, చూపించదు కూడ అని అన్నారు.తెలంగాణ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ఎంపి లు పాటుపడతారని అందుకే బిజెపి ఎంపి లను ప్రజలు గెలిపించారని అన్నారు.బిజెపి ఎంపి లు తెలంగాణ ప్రజల విశ్వాసాలను నమ్మకాలను వమ్ము చేయరని,తెలంగాణ అభివృద్ధిలో బిజెపి ఎంపి ల పాత్ర క్రియాశీలకంగా ఉంటుందని అన్నారు.కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటేనని తెలంగాణ ప్రజలను నమ్మించి మోసం చేయడమే వీరి నైజం అని ఆయన అన్నారు.

# విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడమే సర్కార్ లక్ష్యం



**జమ్మికుంట, జూలై 25 (నినాదం న్యూస్):** బడ్జెట్లో తక్కువ శాతం నిధులు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం దానిని సవరించి 30% నిధులను కేటాయించాలి పిడిఎస్ యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 7.31%నిధుల తో రాష్ట్రంలోవిద్య వ్యవస్థను ఏవిధంగా అభివృద్ధి చేస్తారు? అని ఆయన ప్రశ్నించారు. 2024-25 తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి కేవలం రూ 21.292 కోట్ల రూపాయలు 7.3% మాత్రమే కేటాయించడం, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్ మెంట్ ప్రస్తావన తెకపోవడాన్ని పి.డి. ఎస్. యూ ప్రభుత్వం పై ఆవేదన. వ్యక్తం చేశారు. కేజీ టు పీజీ విశ్వవిద్యా అంటే రాష్ట్ర బడ్జెట్లో రూ. 21.292 కోట్ల రూపాయలు, 7.31% శాతమే కేటాయించడమేనా ??కేవలం కోట్ల రూపాయలతో పాఠశాల విద్యను ఏ విధంగా అభివృద్ధి చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు... రాష్ట్రవ్యాప్తంగా వసగృహాలకు గురుకులాలకు సొంత భవనాలు లేక విద్యార్థులు అగ్గిపెట్టెలో పుల్లల్లాగా ఉంటూఇబ్బందులు పడుతున్నా పరిస్థితిని నేడు రాష్ట్రంలో కనిపిస్తుంటే ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు కనిపించడం లేదా అని ఎద్దేవ చేశారు. 21.292,కోట్లతో రూపాయలతో యూనివర్సిటీల్ని ఏ విధంగా అభివృద్ధి చెందుతాయన్నారు .. ప్రభుత్వవిద్యారంగ బడ్జెట్లో కొఠారి కమిషన్ ప్రకారం 30% శాతం నిధులు కేటాయించాలని అలాగే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్ మెంట్ 8వేల కోట్లు విడుదల చేయాలని లేని పక్షం లో పిడిఎస్ యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాని కైనా వెనుకాడ బోమన్నారు.ఈ కార్యక్రమం లో పి. డి. ఎస్. యుజిల్లా కార్యదర్శి లోకిని రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు ముల్కల మారుతి తదితరులు పాల్గొన్నారు..

# వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలి

**-జగిత్యాల ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష**



**జగిత్యాల, జూలై 25 (నినాదం న్యూస్):** వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని జగిత్యాల జిల్లా ఇన్స్పెక్టర్ అనూష తెలిపారు. పట్టణంలో సాధారణ తనిఖీలలో భాగంగా జగిత్యాల పట్టణంలోని హోటల్లు, కిరణ షాప్ లో ఫుడ్ శాంపిల్స్ తీసి ల్యాబ్ కు పంపడం జరిగిందని జగిత్యాల జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష తెలిపారు. ఫుడ్ శాంపిల్స్ లో నాణ్యత తక్కువ వున్నదని ల్యాబ్ రిపోర్టు రావడం జరిగిందన్నారు. సంబంధిత షాప్ యజమానులకు మొదటి తప్పుగా కొంత మొత్తాన్ని అపరాధ రుసుం గా జాయింట్ కలెక్టర్ రాంబాబు గారు వేయడం జరిగిందని పేర్కొన్నారు. సామంతుల భోజనశాలకు 2,50,000, సుభీభవ రెస్టారెంట్. 50,000,ఆనంద్ భవన్.75,000, నందిని సేవ మహల్ 35,000,బెస్ట్ సూపర్ మార్కెట్.1,00,000, శివ సాయి కిరాణం. 90,000, శ్రీ రూప బెంగళూర్ బేకరీ.30,000, అపరాధ రుసుంను మొదటి తప్పుగా భావించి వేయడం జరిగిందన్నారు. ఇక ముందు నాణ్యత గల సరుకులను అందించక పోతే కఠినమైన చర్యలు ఉంటాయని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష వెల్లడించారు.

## మహిళను హత్య చేసిన నిందితుడి అరెస్టు



**బెల్లంపల్లి జూలై 25 (నినాదం న్యూస్):**
ఈనెల 24న కాసిపేట మండలం లంబాడి తండా(డి)గ్రామానికి చెందిన అజ్మీర నీల అనే మహిళను హత్య చేసిన కోనూరు గ్రామానికి చెందిన కుడిమెత అంబారావు అనే నేరస్తుని అరెస్టు చేసినట్లు మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి తెలిపారు.గురువారం మందమర్రి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.మృతురాలి భర్త చనిపోవడంతో గత 15సంవత్సరాల నుండి పల్లంగూడ గ్రామస్తుడు గాండ్ల రవి అనే వ్యక్తితో సహజీవనం చేస్తున్నదని,గాండ్ల రవి స్నేహితుడు కుడిమెత అంబారావు అజ్మీర నీల ను గత కొన్ని రోజులుగా తన కోరికలు తీర్చమని వెంటపడుతున్నాడని తెలిపారు.నీల నిరాకరించినందున ఈనెల 24న మధ్యాహ్నం గాండ్ల రవి ఇంట్లో లేని సమయములో కుడిమెత అంబారావు ఆమె ఇంటికి వెళ్లి తన కోరిక తీర్చడం లేదని అజ్మీర నీల ను గొంతు నులిమి హత్య చేసినట్లు ఒప్పుకున్నట్లు సిఐ తెలిపారు.నిందితుడు యాప ఆటో స్టాండ్ వద్ద ఉండగా పోలీసు సిబ్బంది అతన్ని పట్టుకొని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు సిఐ తెలిపారు.హత్య కేసులో నిందితుని 24గంటలలో అరెస్టు చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ శశిధర్ రెడ్డి,దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు,సిబ్బంది ని రామగుండం సిపి శ్రీనివాస్,మంచిర్యాల డిసిపి భాస్కర్,బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ లు ప్రత్యేకంగా అభినందించారు.

## గార్డియన్ స్కూల్లో ఘనంగా బోనాల వేడుకలు

**-ఆటపాటలతో పిల్లల కేరింతలు**

**-సంస్కృతి సాంప్రదాయాలను పిల్లలకు నేర్పించడమే మా లక్ష్యం**

**-గార్డియన్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్**



**జమ్మికుంట, జూలై 25 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మున్సిపల్ పరిధి లోని కొత్తపల్లిలో సాహితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం లస్కర్ బోనాలు నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా మహంకాళి అమ్మవారి చిత్రపటానికి పూలు పండ్లు సమర్పించి, మట్టి పాత్రలతో బోనం తయారుచేసి నైవేద్యాన్ని సమర్పించడం జరిగింది. పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను పిల్లలకు తెలియపరచడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను తెలియపరచి రానున్న రోజుల్లో సాంప్రదాయాలను కాపాడే రకంగా విద్యార్థి దశ నుండే వారికి అలవర్చాలని చదువుతోపాటు సంస్కృతి క్రమశిక్షణ సాంప్రదాయాలు చిన్నప్పటి నుండే నేర్పించడమే మా ఉద్దేశమని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ మండల అధ్యక్షుడిగా రాగరి మల్లేష్ ఎన్నిక

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 25 ( నినాదం న్యూస్) :**
సూర్యాపేట జిల్లా మద్దిరాల మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాగరి మల్లేష్ ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికలలో సభ్యులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా రాచమల్ల సంతోష్ ,కోశాధికారిగా రాళ్లపల్లి నారాయణ ,ప్రధాన కార్యదర్శిగా ఆకుల నరేష్, గౌరవ అధ్యక్షుడిగా చిలుకూరు వెంకన్న ,జంపాల అశోక్, రాంపాక రామలింగం, చంద్రయ్య, తాళ్లపల్లి శివకృష్ణ, సభ్యులుగా ప్రభాకర్, రామలింగయ్య, వెంకన్న, సంతోష్ ఎన్నుకున్నారు.